## నేడు రంగారెడ్డి జిల్లా సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక

ఎల్బీనగర్, జనవరి 27 : రంగారెడ్డి జిల్లా సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక పోటీలు మంగళవారం సాయంత్రం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం కబడ్డీ మైదానంలో జరుగుతాయని రంగారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా డైట్ కాలేజ్ మైదానంలో ఫిబ్రవరి 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించనున్న 71వ సీనియర్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా పురుషుల కబడ్డీ జట్టు పాల్గొంటుందని, అందుకోసం రంగారెడ్డి జిల్లా జట్టును ఎంపిక చేసేందుకు పోటీలు మంగళవారం సాయంత్రం 3 గంటలకు సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలోని కబడ్డీ మైదానంలో సెలక్షన్ ట్రయల్స్‌ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 85 కేజీల లోపు ఉండాలని, ఆధార్ కార్డును తీసుకుని రావాలని కోరారు. ఎంపిక పోటీలకు వచ్చే క్రీడాకారులు వివరాలకు చంద్రమోహన్ 7661992581, రాజు 9000038272 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ వేధింపులతోనే విద్యార్థిని ఆత్మహత్య




కళాశాల ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు

హయత్‌నగర్, జనవరి 27 : రెసిడెన్షియల్ కళాశాల హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ వేధింపులతోనే విద్యార్థిని సౌమ్య ఉరేసుకుందని ఆరోపిస్తూ బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులు కళాశాల ఎదుట సోమవారం ఆందోళనకు దిగారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే... నాగర్ కర్నూల్ జిల్లా, కొండనాగుల మండలం, అంబగిరికి చెందిన ఉడతనూరి శివకుమార్, పద్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురు ఉడతనూరి సౌమ్య(17) హయత్‌నగర్‌లోని వనంతనగర్ కాలనీలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతుంది. విద్యార్థి సౌమ్యపై హాస్టల్ వార్డెన్ అనితారెడ్డి, ప్రిన్సిపాల్ విద్యుత్ చెంపు కలం పేరుతో దూషిస్తూ పలుమార్లు వేధింపులకు గురిచేసేవారని బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులు వెల్లడించారు. తమ కూతురుకు సర్దిచెప్పి హాస్టల్లో చేర్పించి వెళ్లే సౌమ్యను హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్ వేధింపులు గురి చేయడంతోనే తమ కూతురు ఉరేసుకుందని తెలిపారు. బాధితురాలి కుటుంబానికి రూ.20 లక్షలు నగదు, ఒకరికి ఉద్యోగం, డబుల్ బెడ్ రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వారికి సంఘీభావంగా ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# దాసర్లపల్లి అంటే కేసీఆర్‌కు అభిమానం

- ప్రజలు సుఖ శాంతులతో ఉండాలి
- చండీ యాగం గొప్ప నిర్ణయం
- రాజుశర్మ శాంతి కోసం కృషి అభినందనీయం
- ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డి



చండీ యాగంలో పాల్గొన్న మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు

కందుకూరు, జనవరి 27 : ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దాసర్లపల్లిలో దివంగత జనార్దన శర్మ వ్యవసాయ క్షేత్రంలో చండీ ఉపాసకులు రేవల్లి రాజు శర్మ రుద్ర సహిత, శత చండీ యాగం 108 గుండాలతో నిర్వహిస్తున్నారు. రెండో రోజు యాగానికి హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డిలతో పాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు. హరీశ్ రావుతో పాటు మాజీ మంత్రులకు పురోహితులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు శాంతి జరగాలని రాజు శర్మ తీసుకున్న నిర్ణయం గొప్పదని హరీశ్ రావు కొనియాడారు. అమ్మదయ ప్రజలపై ఉండాలని కోరారు. శాంతి కోసం యాగాలు నిర్వహించాలని కోరారు. కేసీఆర్‌కు దాసర్లపల్లి గ్రామం అంటే ఎంతో అభిమానమని తెలిపారు. అప్పట్లో కేసీఆర్‌కు యాగం నిర్వహిస్తున్న స్థలం పక్కనే వ్యవసాయ క్షేత్రం ఉండేదని పేర్కొన్నారు. ఇంత పెద్ద యాగం నిర్వహించడంపై రాజుశర్మను హరీశ్ రావు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు పొలెమోని అశోక్ ముదిరాజ్, కాసుల రామక్రిష్ణారెడ్డి, జంగయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, డైరెక్టరు పొట్టి ఆనంద్, సీనియర్ నాయకులు జంబుల కరుణాకర్‌రెడ్డి, జంబుల గణేశ్ రెడ్డి, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఏజీ అంజయ్య గౌడ్, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, రామక్రిష్ణ, సామప్రకాశ్‌రెడ్డి, బర్కం వెంకటేశ్, అలీ, వెంకటేశ్‌గౌడ్, గణేశ్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

# గ్యారంటీలు అమలయ్యే వరకు నిలదీయండి

- బీఆర్‌ఎస్‌కు యువకులే పట్టుకొమ్మలు
- హరీశ్‌రావుకు స్వాగతం పలికిన బీఆర్‌ఎస్ శ్రేణులు



బీఆర్‌ఎస్ యూత్ నాయకులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

కందుకూరు, జనవరి 27 : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. మండల పరిధిలోని దాసర్లపల్లిలో జరుగుతున్న శత చండీ యాగానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి దయాకర్ రావు, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లతో కలిసి హాజరైన సందర్భంగా ఆయనకు బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు తుక్కుగూడ, కందుకూరు, దెబ్బడగూడ, ముచ్చర్ల గేట్ వద్ద ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కందుకూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలు అమలు చేసే వరకు నిలదీయాలని కోరారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీకి యువకులు పట్టుకొమ్మలాంటి వారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, కుర్నమోని జయేందర్ ముదిరాజ్, ఆనేగౌని అంజయ్య గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, సురుసాని సుదర్శన్ రెడ్డి, బర్కం వెంకటేశ్, రామక్రిష్ణ, గణేశ్, మాజీ సర్పంచ్‌లు జంగయ్య, పొలెమోని బాలమణి అశోక్ ముదిరాజ్, రామక్రిష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంద పెద్ద నర్సింహ, కొండల్‌రెడ్డి, సరికొండ వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి




అవగాహన కల్పిస్తున్న ఈస్ట్ జోన్ ఆర్టీఓ కిష్టయ్య, ఎంవీఐలు రమేశ్‌బాబు

మలక్‌పేట, జనవరి 27: సురక్షిత ప్రయాణాల కోసం ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య సూచించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈస్ట్‌జోన్ ఆర్టీఓ ఆధ్వర్యంలో మూసారాంబాగ్– అంబర్‌పేట ప్రధాన రహదారిపై రోడ్డు భద్రతా నియమాలపై వాహనచోదకులకు, డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్లపై తిప్పవద్దని, రోడ్డు భద్రత, మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం అది చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. బస్సులు, లారీలు, గూడ్స్ వాహనాలు, కార్లు, ఆటోల్లో సామర్థ్యానికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకొవద్దని, అది ప్రమాదకరమని సూచించారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్లో వెళ్లటం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపటం, లైసెన్స్ లేకుండా వాహనాలను నడపటం, ఫిట్‌నెస్, పర్మిట్లు లేని రోడ్లపై వాహనాలను తిప్పటం రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనల కిందకే వస్తాయని అన్నారు. లైసెన్స్, ఫిట్‌నెస్, పర్మిట్లు, పొల్యూషన్ సర్టిఫికెట్‌లను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిర్ణీత సమయాల్లో వాహనాలకు ఫిట్‌నెస్ చేయించుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆటోల డ్రైవర్లు సామర్థ్యానికి మించి ప్యాసింజర్లను, ముఖ్యంగా పాఠశాలలకు విద్యార్థులను ఎక్కించుకొని తరలిస్తున్నారని, ఇది మోటార్ వెహికిల్ యాక్ట్ ప్రకారం నేరమని, శిక్షార్హమని ఆయన పేర్కొన్నారు. ఎంవీఐలు రమేశ్‌బాబు, రాధిక, నరేంద్రపాల్, బలరాం, ఏఎంవీఐలు మధుసూదన్‌రెడ్డి, జాన్, అష్ఫఖాన్, ఏఓలు అంజుం, ప్రవీణ్‌కుమార్, మధుకర్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది విమలాకుమారి, శైలజ, అరుణ్, శ్రీకాంత్, వినయ్, ఎంఏ కరీం, అరుణ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



మెహర్ ఉన్నీసా

మలక్‌పేట, జనవరి 27: కుటుంబ కలహాల నేపథ్యంలో భర్తతో గొడవ పడిన భార్య అదృశ్యమైన ఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రాణిబాగ్ కాలనీకి చెందిన మహ్మద్ ఫరీద్, మెహర్ ఉన్నీసా దంపతులు. ఇస్త్రీ పనులు చేసే ఫరీద్ ఆర్థిక సమస్యల కారణంగా తరచుగా భార్యా భర్తలు గొడవపడుతుండేవారు. ఈ క్రమంలో ఈ నెల 24న భార్యా భర్తలు తిరిగి గొడవపడ్డారు. దీంతో ఉన్నీసా ఉదయం ఐదు గంటలకు చెప్పా పెట్టకుండా వెళ్లిపోవటంతో ఆందోళనకు గురైన ఫరీద్ అన్నిచోట్లా వెతికారు. ఆచూకీ లభించకపోవటంతో చాదర్‌ఘాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ భరత్‌కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ శ్రీ జె.శ్రీనివాస్ తండ్రి స్వర్గీయ జె.వి.సుబ్బారావు, వయస్సు సుమారు 64 సంవత్సరాలు, వృత్తి: రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం.11-12-91, రోడ్ నెం.2, ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ, SRK పురం, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా-35 గారు, ఇన్‌కమ్ ట్యాక్స్ కాలనీ, SRK పురం కాలనీ, హైదరాబాద్-35 వద్ద గల సర్వే నెం.9/1చే కవర్ చేయబడిన 241.66 చ.గజాలు విస్తీర్ణం ప్లాట్ నెం.182(పార్ట్) కు సంబంధించి నా క్లయింట్ తండ్రి జె.వి.సుబ్బారావు (08-05-2002న మరణించారు) పేరున జి.వి.కృష్ణారావు తండ్రి స్వర్గీయ వెంకట సుబ్బయ్యచే ఎగ్జిక్యూట్ చేయబడిన, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, హైదరాబాద్ (ఈస్ట్)లో ఎగ్జిక్యూట్ చేయబడిన 11-04-1983 తేదీనాటి ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2547/1983 మరియు సదరు ఆస్తికి సంబంధించి లింక్ డాక్యుమెంట్ల ఇతర ఫోటోకాపీలను ఫైల్‌లో తీసుకొని 12-01-2025న వ్యక్తిగత పనిపై సికింద్రాబాద్ నుండి మంచిర్యాలకు రైలులో వెళ్లారు మరియు అదే రోజు మంచిర్యాల నుంచి తిరిగి వచ్చినారు. ఇంటికి వెళ్లి చూసుకోగా సదరు ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2547/1983, తేది 11-04-1983, నా క్లయింట్‌పేరున ఒరిజినల్ మ్యుటేషన్ ప్రొసీడింగ్స్ ఆర్డర్స్ మరియు లింక్ డాక్యుమెంట్ల ఇతర ఫోటోకాపీలు గల ఫైల్ కనిపించలేదు. ఎంతవెతికిననూ సదరు ఫైల్ దొరకలేదు. అందువల్ల ఎవరికైనా సదరు ఫైల్ దొరికినట్లయితే దిగువ సంతకందారుకు తిరిగి అప్పగించగలరని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**సం/- డి. సురేందర్ కుమార్, అడ్వకేట్**
11-11-253, రోడ్ నెం.4, టెలిఫోన్ కాలనీ,
కొత్తపేట్, హైదరాబాద్-102
సంప్రదించు నెం.9866201719

**IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE : RANGA REDDY DISTRICT AT L.B.NAGAR. O.S.No. 766 of 2024.**

**Between:**
1. Nalagonda Krishna and three others ...Plaintiffs
And
1. The Tahsildar, Saroornagar Mandal, R.R. Dist.
2. The Tahsildar, Hayathnagar Mandal, R.R. Dist.
3. The Tahsildar, Abdullapurmet Mandal, R.R. Dist.
4. All concerned ...Defendants

Whereas, Plaintiffs have filed the above suit for declaration to declare the Plaintiffs as legal heirs/successors of deceased Smt. Nalagonda Moksha Mary in respect of suit schedule property "A" i.e., All that piece and parcel of Plot bearing No. 14 Eastern Part, admeasuring 185 Sq.yards or 154.66 Sq.meters, party of Sy.Nos. 7/1 and 7/2, situated at Ward No. 8, Block No. 5, Rest of Area of Karmanghat Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, under L.B.Nagar Municipality, Registration Sub-District Champapet and bounded by: North : Open space; South: 30' wide Road; East: Plot No.6 (1); West : Plot No. 14 Western part.

Another Schedule property "B" i.e., All that piece and parcel of plot bearing No. 15 admeasuring 208 Sq.yards or 173.90 Sq.meters in Sy.Nos. 340/U/A, U/AA, U/E, U/EE and 341/E/A, E/AA, E/E and E/EE, situated at Torrur Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under Torru Grampanchayath, Registration Sub-District Hyderabad East and bounded by: North: Plot No. 16; South: Plot No. 14; East: 30' wide Road; West: 12' wide Road.

Another Schedule property "C" i.e., All that piece and parcel of plot bearing No. 3 admeasuring 236 Sq.yards or 197.32 Sq.meters in Sy.Nos. 345/U/AA & 345/UU/AA, situated at Brahmanpally H/o. Torrur Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Brahmanpally Grampanchayath, Registration Sub-District Vanasthalipuram and bounded by: North: Plot No. 2; South: Plot No. 4; East: Neighbour's Land; West: 40' wide Road.

Hence if any person/s or institution/s have any kind of objection or right on title or interest whatsoever, may hereby summoned to appear in this Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the suit on the 03-02-2025 at 10.30 AM in the forenoon to answer the claim. Take Notice that in default of appearance the suit will be heard and determined in absence. By the order of the Court.

**K.VINOD KUMAR GOUD, S.SOWMYA, Advocates**
O/o. H.No. 3-1-376, SBH Venture III, L.B. Nagar,
R.R. District, **Ph.No. 8639146574.**

**PUBLIC NOTICE**

General Public hereby informed that my clients 1. Smt. Bhukya Venkata Padmavathi, W/o. Tejavathu Bhaskar Rao & 2. Tejavathu Bhaskar Rao, S/o. Late Tejavathu Gopya, both R/o. H.No.11-6-212 and 212/1, Flat No. 104, Janani Enclave, SVRS Apartment, Pochammabagh, Saroornagar, R.R. District entered into an Agreement of Sale for the purchase of the schedule property from its owner and possessor Smt. V.Subadra alias Vangala Subhadra Reddy, W/o. V.Amrutha Reddy, Aged 54 yrs., Occ: Housewife, R/o. H.No. 12-1-235/29, Flat No. 301, Nagole, Bandlaguda, Thattiannaram, Abdullapurmet Mandal, Ranga Reddy District. Aadhar No. 2886 4008 4387 for valuable consideration and paid considerable amount towards part sale consideration to Smt. V.Subadra alias Vangala Subhadra Reddy.

If any person[s] got any objection to the above sale transaction and got any right, title, prior agreement of sale, GPA and claims of whatsoever nature over the Schedule property, they may register their objections with supporting documents with the undersigned within [15] days from today, failing which my clients shall proceed to complete the sale transaction in respect of Schedule Property and thereafter any objection of whatsoever kind shall be treated as null and void.

**SCHEDULE OF THE PROPERTY**

All that the land bearing Plot No. 82, admeasuring 150 Sq.Yds. or 125.41 Sq.Mtrs. in Sy.No. 10 Part, situated at Ward No. 3, Block No. 7, Rest of Area of Mansoorabad Village, Saroornagar Revenue Mandal, Ranga Reddy District, under G.H.M.C., L.B.Nagar Circle, Telangana and bounded by: NORTH: Plot Nos. 83 and 84, SOUTH: Plot No. 81, EAST: 30' wide Road, WEST: Plot No. 86.

**MITTAPALLY SRINIVAS, Advocate**
# 2-41, Chamber No. 205, Sai Nagar,
Chaitanyapuri, Dilshuknagar, Hyderabad,
**Tel.No: 9989047729, 7659048090.**
Date: 27-01-2025

## విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి



కుశాల్‌గౌడ్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్నగోపాల్‌రెడ్డి, మదనాచారి

ఆర్కేపురం, జనవరి 27 : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని నారాయణ పాఠశాల డీఎం గోపాల్‌రెడ్డి, సీవో మదనాచారి పేర్కొన్నారు. నారాయణ సీఈవో పాఠశాల విద్యార్థి కుశాల్‌గౌడ్ తెలంగాణ నుంచి హ్యాండ్‌బాల్ టీం నుంచి జాతీయ స్థాయి ఫైనల్స్‌కు ఎంపికై ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కుశాల్‌గౌడ్‌ను శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సాధన కృషితోనే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చన్నారు. ఆటపాటలతో పాటు చదువుపై దృష్టిపెట్టాలన్నారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అలీ, పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం: న్యూ నాగోల్, ఇంద్రనగర్, వి.గార్డ్, వాంబే కాలనీ, విజయపురి కాలనీ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో నిలిపివేయనున్నట్లు సరూర్‌నగర్ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. న్యూ నాగోల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు న్యూ నాగోల్, నాగోల్ ఎక్స్ రోడ్డు, నాగోల్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు, ఇంద్రనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంద్రనగర్ కాలనీ, అనితనగర్ కాలనీ, రాఘవేంద్రనగర్ కాలనీ, చిత్రసీమ కాలనీ పరిసర ప్రాంతాలు, వి-గార్డ్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వాంబే కాలనీ, మన్సూరాబాద్, విశాలాంధ్ర, రాక్‌టౌన్, బిగ్‌బజార్ వెనుక ప్రాంతం, బాలాజీనగర్ పరిసర ప్రాంతాలు. వాంబే కాలనీ ఫీడర్ పరిధిలో సౌత్‌ఎండ్‌పార్కు, పాత్రికేయనగర్, కాస్మోపాటిషన్ కాలనీ, స్వాతిగార్డెన్ పరిసర ప్రాంతాలు, విజయపురి ఫీడర్ పరిధిలో విజయపురి కాలనీ, లక్ష్మినగర్, ఎస్‌బీఐ కాలనీ, టెలిఫోన్ కాలనీ రోడ్డు నెం.1, కొత్తపేట ప్రధాన రహదారి, రిలయన్స్ వెనుక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ఆస్మాన్‌ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలో..**

సైదాబాద్, జనవరి 27 : విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్-8 డీఈ విష్ణువర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ సిరిపురం కాలనీ, 11కేవీ మూసారాంబాగ్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 1 గంట నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## నూతన కార్యవర్గం

కందుకూరు, జనవరి 27 : దెబ్బడగూడ వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడిగా సామల దయాకర్‌రెడ్డి ఎంపికయ్యారు. దేవేందర్‌రెడ్డి, జిట్టె రాజేందర్‌రెడ్డి అధ్యక్షతన యూత్ సభ్యులు సమావేశం నిర్వహించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సురుసాని కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సామ దీక్షిత్‌రెడ్డి, కోశాధికారిగా కల్లెం సందీప్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కల్లెం సుధాకర్‌రెడ్డి, సురుసాని భూమిరెడ్డి, అమరావాది శ్రీనివాస్ గుప్తా, కల్లెం చెన్నారెడ్డి, ఎల్మటి అశోక్‌రెడ్డి, ఎల్మటి ఇంద్రాసేనారెడ్డి, సురుసాని రవీందర్‌రెడ్డి, కల్లెం వినోద్‌రెడ్డి, కొలను శ్యాంసుందర్‌రెడ్డి, సలహాదారులుగా కొంతం జంగారెడ్డి, అమరవాది మనోహర్ గుప్తా, కల్లెం రవీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కల్లెం క్రిష్ణారెడ్డి, సత్తిరెడ్డి, విఘ్నేశ్వర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి



రోగులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి

సైదాబాద్, జనవరి 27 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని క్రాంతినగర్ బస్తీ దవాఖానను సోమవారం డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి సందర్శించి, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో రాజీ పడొద్దని, అనారోగ్యంతో వచ్చే పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. కొన్ని రోజులుగా డాక్టర్ లేక పోవటంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లటంతో వారు స్పందించి డాక్టర్ ఫాతిమాను నియమించటంతో ఆమెను సన్మానించారు. దవాఖాన డాక్టర్ ఫాతిమా, సిస్టర్ సునీత, కాంపౌండర్ బాబు, బస్తీనాయకులు జగన్నాథం, గోపి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

### విజయ్‌కుమార్ గౌడ్‌కు డాక్టరేట్



మన్సూరాబాద్, జనవరి 27: నాగోల్‌లోని సుప్రజ హాస్పిటల్స్ ఎండీ శిగ విజయ్ కుమార్ గౌడ్ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. విజయ్‌కుమార్‌గౌడ్ చేపట్టిన పలు సేవా కార్యక్రమాలకు గాను కెనడాకు చెందిన బ్రోమిటోన్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయం ఈ అవార్డును అందజేసింది. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు పట్టణంలో ఇటీవల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి ప్రతినిధులు, రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అధికారి డాక్టర్ శివప్ప, డాక్టర్ సురేశ్‌గుప్తా విజయకుమార్‌గౌడ్ గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. పేదలకు ఉచిత వైద్యం, గీత కార్మికులకు ఉచిత వైద్యం, కార్మికులకు రాయితీ వైద్యంతో పాటు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని తనకు ఈ గౌరవ డాక్టరేట్‌ను అందించినట్లు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందన్నారు.

### క్రీడల్లో గెలుపోటములు సహజం




విజేతలకు బహుమతులు అందజేస్తున్న శ్రీనివాస్, నరేశ్

కందుకూరు, జనవరి 27 : క్రీడల్లో గెలుపోటములు సహజమని మండల పరిధిలోని బాచుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యలాల శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో యువకులు ముందుకు వచ్చి నిర్వహించిన బీపీఎల్ 7 ప్రీమియర్ 7 లీగ్ క్రీడలను నిర్వహించారు. సోమవారం ముగిసిన క్రీడల్లో విజేతలకు బహుతులతో పాటు విన్నర్ పరమేశ్ టీంకు రూ. 12వేలు, రెండో బహుమతి కింద రూ. 8 వేలను బీఆర్‌ఎస్ పార్టీ యూత్ నాయకులు ఎగిరి శెట్టి నరేశ్ ప్రదానం చేసి నగదును అందజేశారు. కార్యక్రమంలో జైత్వారం మాజీ ఎంపీటీసీ గుండాల సురేశ్, ఎగిరిశెట్టి నరేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సాటి వారికి సహాయంతోనే సంతృప్తి

ఆర్కేపురం, జనవరి 27 : సాటివారికి సహాయం చేయడంలోనే ఆనందం ఉంటుందని సామాజిక సేవా వేత్త చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ హరిపురి కాలనీ మహిళా మండలి భవనంలో చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి తన సొంత డబ్బులతో సోమవారం బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిపురి కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కాలనీ అభివృద్ధికి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నోముల మురళీ, శ్రీనివాస్‌రావు, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్‌గుప్తా, యాదిరెడ్డి, యాదగిరి, వేమారెడ్డి, అనిల్, శేఖర్‌ముదిరాజ్, సురేందర్, వంశీ, మహిళా అధ్యక్షురాలు సుకన్య, వాణి, లక్ష్మి, మారం సుజాతారెడ్డి, హేమారెడ్డి, అనిత, పద్మజ, వనజ ఉన్నారు.

## ముదిరాజ్ సహకార సంఘం అధ్యక్షుడిగా బాల్‌రాజ్



నూతన కమిటీ సభ్యులు

హయత్‌నగర్, జనవరి 27 : హయత్‌నగర్ మండల ముదిరాజ్ సహకార సంఘం అధ్యక్షుడిగా ఆకిటి బాల్‌రాజ్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం తెలిపారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా దాసరమోని శ్రీధర్ ముదిరాజ్, పిడుగు సురేశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా నిరుడు రఘునాథ్ ముదిరాజ్, ఉప కార్యదర్శులుగా చెన్నమోని రమేశ్, గువ్వల శ్రీకాంత్, కోశాధికారిగా నిరుడు ధన్‌పాల్, సాంస్కృతిక కార్యదర్శిగా గొడుగు రమేశ్ ముదిరాజ్, సమాచార కార్యదర్శిగా దేనమోని రవీందర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతన కమిటీని ముదిరాజ్ కులస్తులు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల కమిషనర్, సీనియర్ పాత్రికేయుడు శ్రీరామ్ యాదయ్య, కమిటీ సభ్యులు లింగం పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలన షురూ



ప్రత్యేక అధికారి ప్రతిమాసింగ్‌కు బొకే అందజేస్తున్న కమిషనర్ జ్ఞానేశ్వర్

బడంగ్‌పేట, జనవరి27: మున్సిపాలిటీలలో ప్రత్యేక అధికారుల పాలన మొదలైనది. మహేశ్వరం నియోజక వర్గం పరిధిలో ఉన్న తుక్కగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలతో పాటు మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో ప్రత్యేక అధికారులు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ప్రజా ప్రతినిధుల పాలన కాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలకు శ్రీనివాస్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు తీసుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టారు. వారికి కమిషనర్లు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి

చంపాపేట, జనవరి 27: కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం దాతల సహకారంతో ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య అన్నారు. ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల మంటపం నుంచి దుర్గామాత ఆలయం వరకు ఇటీవల దాతలు రాజులపాటి శ్రీనివాస్ ఇంజినీరియన్ ఇన్ఫ్రా, దంటపల్లి వెంకట్‌రెడ్డి ఉష, గుజ్జ జైవీర్‌రెడ్డి వాణి, బొల్లంపల్లి విశాల మనోహర్, పానెం శ్రీనివాస్‌గౌడ్ కృష్ణవేణి, బబ్బూరి ఆనంద్ కుమార్‌గౌడ్ శ్రీలంత, గోపు కృష్ణ ప్రదీప్ నివేదితల సహకారంతో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి లావణ్య దాతలందరి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలకు ఈవో లావణ్య ధన్యవాదాలు తెలిపారు. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ కాశీ వైద్యనాథ ఆలయం ట్రస్ట్ ఫౌండర్ బేర బాలకిషన్, గడ్డి అన్నారం డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జక్కుల శ్రీశైలం యాదవ్, ఆర్యవైశ్య మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌కుమార్ గుప్తా, ఆలయ మాజీ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి మైసమ్మ ఆలయం మాజీ చైర్మన్ కందికంటి శ్రీధర్‌గౌడ్, ఆలయ సిబ్బంది వెంకటయ్య పాల్గొన్నారు.

## అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

సైదాబాద్, జనవరి 27 : మాదన్నపేట కూరగాయల మార్కెట్‌లో జరిగే అక్రమాలపై జీహెచ్‌ఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ సొసైటీ అధ్యక్షురాలు అనిత కోరారు. మాదన్నపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొంతమంది సొసైటీ స్థలంలో అనుమతిలేకుండా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని అన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు, వ్యాపారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, మార్కెట్‌లో మూడు రోజుల క్రితం జరిగిన ఘటనలు ఇందుకు నిదర్శమన్నారు. కొందరు స్థానికులు రైతుల పేరుతో అక్రమ వ్యాపారులు చేస్తూ, దళారీలను ప్రోత్సహిస్తున్నారని నిజమైన రైతులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. మార్కెట్‌లో స్థలాన్ని ఆక్రమించుకోవటానికి ప్రయత్నాలు అడ్డుకోవాలని, రైతులకు జరుగుతున్న నష్టాన్ని జీహెచ్‌ఎంసీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పోలీసుల అధికారులకు ఫిర్యాదులు చేశామని, మార్కెట్ పరిరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.